: www.aknu.edu.in
: nannayavani@aknu.edu.in
: nannayanewstv
: Adikavi Nannaya University
: 9701293231

For Internal Circulation Only

# నన్నయ వాణి

An in-house Weekly Newsletter

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified

గౌరవ సంపాదకులు
ఆచార్య కొప్పిరెడ్డి పద్మరాజు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య గోడి సుధాకర్
కులసచివులు

సంపాదకులు
డా. తలారి వాసు, సహాయాచార్య, తెలుగు శాఖ
పువ్వల ఆనంద్, ప్రజా సంబంధాల అధికారి, కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 4 | సంచిక : 11 | 11-12-2023 | పుటలు : 4


# నన్నయలో వైభవంగా ప్రారంభమైన జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

## ప్రారంభించిన మంత్రులు ఆర్. కె. రోజా, వేణు







ఆదికవి నన్నయ యూనివర్సిటీలో శనివారం సౌత్ అండ్ వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా నన్నయ వీసీ ఆచార్య కె.పద్మరాజు, ముఖ్యఅతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం, సాంస్కృతిక, యువజన మరియు క్రీడాశాఖ మంత్రి ఆర్.కె.రోజా, విశిష్టాతిథులుగా రాష్ట్ర బీసీ సంక్షేమ, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మరియు తూర్పుగోదావరి జిల్లా ఇన్చార్జ్ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ఎంపీ మార్గాని భరత్ రామ్, ఎం.ఎల్.ఎ. జక్కంపూడి రాజా ఇంద్రవందిత్ హాజరైయ్యారు. అతిథులకు గార్డ్ ఆఫ్ హానర్ తో ఘనంగా స్వాగతం పలికారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన వెయిట్ లిఫ్టర్స్ కు శుభాకాంక్షలు తెలియజేసారు. సభాధ్యక్షులు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య కె. పద్మరాజు సౌత్ అండ్ వెస్ట్ ఇంటర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ కార్యక్రమానికి స్వాగతం పలికారు. ఆరోగ్యకరమైన క్రీడా పోటీలకు రాజమహేంద్రవరంలో నన్నయ విశ్వవిద్యాలయం వేదిక అయినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ విద్యాలయాన్ని స్థాపించడానికి కారకులైన వైయస్ రాజశేఖర్ రెడ్డి, జక్కంపూడి రామ్మోహన్ రావు అని తెలియజేశారు. అలాగే విద్యాపరమైన ప్రభుత్వ పథకాలను ప్రస్తావన చేశారు. ప్రస్తుతం సుమారుగా 90 విశ్వవిద్యాలయాల నుండి 800 మంది పాల్గొంటున్నారని తెలియజేశారు. జె ఎన్ టి యు ఉపకులపతి ఆచార్య ప్రసాదరాజు మరియు సెంచూరియన్ యూనివర్సిటీ చాన్సలర్ ఆచార్య జిఎస్ఎన్ రాజు ఈ పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య హేమచంద్ర రెడ్డి వివేకానందుడు చెప్పిన బలమే జీవనం బలహీనతే మరణం అనే మాటను గుర్తుచేస్తూ మన క్రీడలు గొప్ప బలాన్ని ఆరోగ్యాన్ని మనకు కలిగిస్తాయని ఈ పోటీల్లో పాల్గొంటున్న దేశవ్యాప్తంగా సుమారుగా 11 రాష్ట్రాల ప్లేయర్స్ అందరికి శుభాకాంక్షలు అందించారు. స్థానిక శాసనసభ్యులు జక్కంపూడి రాజా మాట్లాడుతూ విశ్వవిద్యాలయం చాలా కొత్త కోర్సులతో సౌకర్యాలతో ఎదుగుతుందని ఈ విశ్వవిద్యాలయం తమ నియోజకవర్గంలో ఉండటం సంతోషదాయకమని ఇలా ఎదుగుతూ జాతీయస్థాయి పోటీలను నిర్వహించే స్థాయికి వచ్చింది ప్రభుత్వం అన్ని విషయాల్లోనూ సహకరించేందుకు సిద్ధంగా ఉండని వీసీ పద్మరాజు ఉన్నత విద్యా మండలి సహకారంతో నన్నయ విశ్వవిద్యాలయాన్ని ఒక మోడల్ యూనివర్సిటీగా తయారు చేయడానికి కృషి చేస్తున్నారని,సమీపంలోని దివాన్ చెరువులో కూడా స్పోర్ట్స్ కు సంబంధించినటువంటి స్టేడియం ని నెలకొల్పే పనిలో ఉన్నామని తెలియజేస్తూ క్రీడాకారులకు శుభాకాంక్షలు అందించారు. ఎంపీ మార్గాని భరత్ రామ్ కేంద్రానికి మొట్టమొదటిసారిగా ఖేలో ఇండియా ప్రాజెక్టు తరఫున 20 కోట్ల నిధులకు ప్రపోజల్స్ పంపించామని అందులో మొదటి విడతగా 8.3 కోట్ల రూపాయలు విడుదలైనవని దీనితో ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్స్ ఏర్పాటు చేస్తూ రాబోయే రోజుల్లో మరిన్ని నిధుల్ని విశ్వవిద్యాలయ క్రీడలకు సంబంధించి ప్రయత్నం చేద్దామని నేటి పోటీదారులందరికీ ఆయన శుభాకాంక్షలు అందించారు. చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ కరణం మల్లేశ్వరి, మేరీకోమ్ మనకు ఎంతో ఆదర్శమని తెలియజేస్తూ విశ్వవిద్యాలయ స్థాపనకు కృషి చేసిన రాజశేఖర్ రెడ్డి గారిని జక్కంపూడి రామ్మోహన్ రావు గారిని గుర్తు చేసుకున్నారు.స్పోర్ట్స్ మినిస్టర్ అయినా రోజా గారు స్పోర్టివ్ మినిస్టర్ వారి వల్ల ఎన్నో విద్యార్థులకు క్రీడా పరమైనటువంటి ప్రయోజనాలను అందించే పనిలో ఉన్నారని విద్యార్థులు చాలా స్ఫూర్తివంతంగా ఎదగాలని శుభాకాంక్షలు తెలిపారు. రాజమండ్రి జాయింట్ కలెక్టర్ శ్రీ తేజ గెలిసినవారికి పతకాలు లభిస్తాయి, ఓడిన వారికి అనుభవాలు మిగులుతాయని, క్రీడలు గొప్ప ఆరోగ్యాన్ని మనకు అందిస్తాయని,ప్రభుత్వం ఆడుదాం- ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టి యువతలో ఉన్న ఉత్సాహానికి వేదికని ఇస్తుందని అన్నారు. క్రీడల మంత్రి ఆర్కే రోజా మాట్లాడుతూ కరణం మల్లేశ్వరి మనకు మొదటి ఒలింపిక్ పతకాన్ని తీసుకువచ్చారని, కోడి రామ్మూర్తి వంటి క్రీడాకారులు గొప్ప స్ఫూర్తిదాయకమని అన్నారు. తరతరాల చరిత్ర కలిగిన రాజమహేంద్రవరంలో నన్నయ విశ్వవిద్యాలయంలో జాతి స్థాయి క్రీడలు జరగడం చాలా సంతోషంగా ఉందని ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి తండ్రిగారు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి స్థాపించిన విశ్వవిద్యాలయం దినదినాభివృద్ధి చెందాలని పురుషులతో పాటు స్త్రీలు కూడా గొప్ప శక్తివంతంగా అన్ని రంగాల్లోనూ ఎదుగుతున్నారని మీ అందరికీ ఎప్పుడూ ప్రభుత్వము సహకారంగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని విద్యా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. సుబ్బారావు, పి.డి. డా.రాంగోపాల్ , విశ్వవిద్యాలయ క్రీడా విభాగం అధ్యాపకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.ధ్యానచంద్ర, సెంచూరియన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్.రాజు, జె.ఎన్.టి.యు.కె. వీసీ ప్రొఫెసర్ జి.వి.ఆర్.ప్రసాదరాజు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా గవర్నింగ్ బాడీ మెంబర్, అర్జున అవార్డీ నీలంశెట్టి లక్ష్మీ, వెయిట్ లిఫ్టింగ్ ఒలింపియన్ ఎం.వి.మాణిక్యాలు, వైస్ ప్రెసిడెంట్ ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ బడేటి వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.






# సంపాదకీయం



## "బరువు" బాధ్యత!

వెయిట్ లిఫ్టింగ్ బాధ్యతతో బరువునెత్తే క్రీడ. అందులో ఆడపిల్లలు అడుగుపెట్టటం అంటే ఎగతాళిని మూట కట్టుకోవటమే. అలాంటి వాతావరణంలో కరణం మల్లీశ్వరి ఒలింపిక్ పతకాన్ని సాధించారు. బరువులతో పాటు విమర్శలనూ ఎత్తి అవతల పడేశారు. మన దేశం తరపున ఒలింపిక్ పతకాన్ని గెలుచుకున్న తొలి మహిళ ఆమె. భర్త రాజేష్ త్యాగి కూడా వెయిట్ లిఫ్టరే. తమలోని ప్రతిభను పదిమందికి పంచాలన్న ఆలోచనతో కరణం మల్లేశ్వరి ఫౌండేషన్ స్థాపించారు. ఆ గొడుగు కింద చుట్టుపక్కల గ్రామాల పిల్లలకు శిక్షణ ఇచ్చేందుకు వెయిట్ లిఫ్టింగ్ అకాడమీని ప్రారంభించారు. అకాడమీలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పతకాలు సాధిస్తున్నారు."ఒలింపిక్స్ లో స్వర్ణ పతకం సాధించాలన్నది నా కల. దానిని నేను నెరవేర్చుకోలేకపోయాను.నా శిష్యులు మాత్రం త్వరలోనే సాధించి తీరుతారు" అని భరోసాగా చెబుతారామె. అది శిష్యులమీద, అకాడమీ మీద నమ్మకం.

విజేత విజేతల్ని తయారుచేస్తారు. భారతీయ క్రీడారంగం యధాతథంగా అన్వయించుకోదగిన మాటిది. ఒక క్రీడాకారుడు కఠోర సాధనతో రాటుదేలుతాడు. ఛాంపియన్ అవుతాడు. పతకాలు పండిస్తాడు. ఘనమైన రికార్డులు నమోదు చేస్తాడు. ఈ వైభవాన్ని తన శిష్యులు ద్వారా దేశానికి అందించే ప్రయత్నం చేస్తాడు. తాను సాధించలేనివి కూడా వాళ్ళ ద్వారా సాధిస్తాడు. వారి భవిష్యత్తు బాధ్యతను తలకెత్తుకుంటాడు. ఆకతాయి పిల్లవాడిని ఆటగిలిచే క్రీడాకారునిగా మలుస్తాడు. అతణ్ణి ప్రపంచం అబ్బురపడే గెలుపు గుర్రంలా మార్చేస్తాడు. ఎంతో మంది గురువులు మన దేశంలో పతకాల ఫ్యాక్టరీలను స్థాపించి మన మువ్వన్నెల పతాకాన్ని ప్రపంచపు వినువీధుల్లో ఎగరేస్తున్నారు.

గెలుపు అనే మాట పలకటానికి చిన్నదే. కానీ దాని వెనుక కొన్ని ఏళ్ల పాటు అలుపు లేని సాధన, లెక్కలేనన్ని త్యాగాలు, జిల్లా, రాష్ట్రం,దేశం దాటి అంతర్జాతీయ వేదికలపైకి వెళ్ళగలిగిన ప్రతిభా పాటవాల కథ ఉంది.

కండ బలంతో, గుండె ధైర్యంతో బరువునెత్తే బాధ్యత వెయిట్ లిఫ్టింగ్. 11 రాష్ట్రాల నుంచి 800 మంది క్రీడాకారులు 200 మంది కోచ్ లు, సహాయకులు... వెరసి వెయ్యి మంది క్రీడాకారులతో, క్రీడాభిమానులతో నాలుగు రోజులపాటు (2023 డిసెంబర్ 9-12) నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణం జాతీయ క్రీడా సంరంభంతో వెలుగులీనుతోంది. విజయం ఒక్కసారి ఆనందాన్ని ఇస్తుంది. కానీ ఓటమి ప్రతిక్షణం మన కర్తవ్యాన్ని గుర్తు చేస్తుంది. గెలుపు ఓటమిలు ఆటల్లో సహజం. కానీ అది ఒక స్ఫూర్తిదాయక సమయం, సంఘటన. మనల్ని మనం ఫిట్ గా ఉంచుకోవటానికే ఈ క్రీడలన్నీ.

*సంతకాన్ని ఆటోగ్రాఫ్ గా మార్చే విజయ సోపానాలకు స్వాగతం!!*

# విజేతలు వీరే..












ఆదికవి నన్నయ యూనివర్సిటీలో శనివారం నుండి ప్రారంభం అయిన సౌత్ అండ్ వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ 2023-24 మహిళ విభాగంలో 45 కేజీల కేటగిరిలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ విద్యార్థి బి.రాజేశ్వరి ప్రథమ స్థానం, శివాజీ యూనివర్సిటీ కోల్హాపూర్ దోనే అపేక్ష దత్తరి ద్వితియ స్థానం, సావిత్రి బాయ్ పూలే యూనివర్సిటీ పూనే హర్షద తృతియ స్థానాలను కౌవసం చేసుకున్నారు. పురుషుల విభాగంలో నాందేడ్ యూనివర్సిటీ మహారాష్ట్ర ఆకాష్ శ్రీనివాస్ గౌడ్, ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఇ.కోటేశ్వరరావు, తిరువల్లూర్ యూనివర్సిటీ పి.బాలాజీ ప్రథమ, ద్వితియ, తృతియ స్థానాలను కౌవశం చేసుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మెన్ అండ్ ఉమెన్ క్రీడాకారులు చక్కని ప్రతిభను కనపరిచారు.

# మేనేజ్మెంట్ పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి ఆర్కే రోజా




ఆదికవి నన్నయ యూనివర్శిటీ, కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగ అధ్యాపకులు డా.అమ్మిరెడ్డి మల్లిడి మరియు డా.రవిశంకర్ జెట్టి సంయుక్తంగా రాసిన ఊకా మేనేజ్మెంట్ పుస్తకాన్ని ఆదికవి నన్నయ యూనివర్శిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సౌత్ అండ్ వెస్ట్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ వైట్ లిఫ్టింగ్ చాంపియన్ ప్రారంభోత్సవ సభలో మంత్రి అర్.కే.రోజా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్ కే రోజా రచయితలను అభినందించారు. ఎమ్.బి.ఏ. విద్యార్దులకు మరియు సంస్థలను సమర్ధంగా ప్రతికూల పరిస్థితులలో నిర్వహించడాని ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందని రచయితలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీమతి ఆర్ కే రోజా సెల్వమణి , బి సి సంక్షేమ శాఖామంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ , యం.పి. మార్గాని భరత్ రాం, యం యల్ ఏ జక్కంపూడి రాజ ఇంద్రవందిత్ , ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య హేమ చంద్రారెడ్డి, ఆదికవి నన్నయ యూనివర్శిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొ కె. పద్మరాజు , రిజిస్ట్రార్ జి.సుధాకర్ , జె యన్ టి యూ కాకినాడ వైస్ ఛాన్సెలర్ ప్రసాద రాజు, సెంచూరియన్ యూనివర్శిటీ చాన్సలర్ జి.యస్ యన్ రాజు తదితరులు పాల్గొన్నారు .



Participating States

Andhra Pradesh
Telangana
Karnataka
Tamil Nadu
Kerala
Goa
Madhya Pradesh
Maharasthra
Rajasthan
Gujarat
Puducherry

Championship Sponsors

Rotary
Sri. Bhaskar Ram Viswanathan Mrs. Suchitra Viswanathan
Rotary
Union Bank
STAG GLOBAL
SBI
HDFC BANK
Canara Bank
Bank of Baroda

ADIKAVI NANNAYA UNIVERSITY
RAJAMAHENDRAVARAM 533296, ANDHRA PRADESH, INDIA

SOUTH WEST ZONE INTER UNIVERSITY WEIGHTLIFTING CHAMPIONSHIPS 2023-24
(Men & Women)

9th -12th December, 2023

Venue
Indoor Stadium
Adikavi Nannaya University Campus
Rajamahendravaram

INAUGURAL FUNCTION

Chairman and the Organizing Committee of Adikavi Nannaya University cordially invite you to Inaugural Function of
SOUTH WEST ZONE
INTER UNIVERSITY WEIGHTLIFTING
MEN & WOMEN CHAMPIONSHIPS 2023-24
on 9th December, 2023 at 11.00 AM

Chief Guest

Smt. R.K. Roja Selvamani
Hon'ble Minister for Tourism, Culture & Youth Advancement and Sports, Government of Andhra Pradesh

Distinguished Guests

Sri. Chelluboyina Srinivasa Venu Gopala Krishna
Hon'ble Minister for Backward Classes Welfare, Public Relations, Information and Cinematography, Incharge Minister of East Godavari Dist.

Smt. Taneti Vanitha
Hon'ble Home Minister, Andhra Pradesh

Sri. Margani Bharath Ram
Hon'ble Member of Parliament, Rajamahendravaram

Sri. Jakkampudi Raja Indravandith
Hon'ble MLA, Rajanagaram Assembly Constituency

Prof. K. Hemachandra Reddy
Hon'ble Chairman, Andhra Pradesh State Council of Higher Education

Sri. P. Dhyana Chandra H.M, IAS
Vice - Chairman & Managing Director, SAAP

Prof. G. S. N. Raju
Hon'ble Chancellor
Centurian University of Technology and Management, AP

Prof. G. V. R. Prasada Raju
Hon'ble Vice - Chancellor, JNTUK, Kakinada

Smt. Neelamsetti Lakshmi
Arjuna Awardee
Hon'ble Governing Body Member, SAI

Sri. M.V. Manikyalu
Hon'ble Olympian, Weightlifting

Presided by

Prof. K. Padma Raju
Hon'ble Vice - Chancellor, Adikavi Nannaya University

Advisory Committee

Prof. G. Sudhakar
Registrar, Adikavi Nannaya University

Prof. K. Subba Rao
Principal, UCEd, Adikavi Nannaya University

Sri. Rtn. AKS Bhaskar Ram. V
Auditor, Rajamahendravaram

Sri. Badeti Venkataramaiah
Chairman, Technical Committee, APWLA
Vice - President Indian Weightlifting Federation

Dr. G. Syam Kumar
Secretary, Sports Council, JNTUK

Sri. P.V. S. S. Dora Babu
National Player, Shuttle Badminton, Rajamahendravaram











# వెయిట్ లిఫ్టింగ్‌లో సత్తా చాటిన క్రీడాకారులు




## - పతకాలు ప్రదానం చేసిన వీసీ, అధికారులు

ఆదికవి నన్నయ యూనివర్సిటీలో జరుగుతున్న సౌత్ అండ్ వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ 2023-24 ఆదివారం రెండో రోజుకు చేరుకుంది. వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన మెన్ అండ్ ఉమెన్ క్రీడాకారులు ఆయా కేటగిరీలలో బరువులను ఎత్తారు. ఈ పోటీలలో ప్రతిభ కనపరచిన ప్రథమ, ద్వితీయ, తృతీయ క్రీడాకారులకు వీసీ ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, విశ్వవిద్యాలయ అధికారులు, క్రీడా ప్రముఖులు పతకాలు ప్రదానం చేసారు. సౌత్ అండ్ వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ మెన్ 55 కేజీ కేటగిరిలో మొదటి మూడు స్థానాలను సాధించిన నాందేడ్ యూనివర్సిటీ మహారాష్ట్ర ఆకాష్ శ్రీనివాస్ గౌడ్ , ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఇ.కోటేశ్వరరావు, తిరువల్లూర్ యూనివర్సిటీ పి.బాలాజీ లు బంగారు, వెండి, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. 61 కేజీ కేటగిరిలో తిరువల్లూర్ యూనివర్సిటీ రుతేశ్వర, మంగళూరు యూనివర్సిటీ సుబ్రహ్మణ్యం, రాయలసీమ యూనివర్సిటీ ఎస్.అబ్దుల్ మొదటి మూడు స్థానాల విజయతలుగా నిలిచి పతకాలను అందుకున్నారు. 67 కేజీ కేటగిరిలో అన్నా యూనివర్సిటీ సామ్ సుందర్ రాజు ఆర్, భారతివిద్యాపీట్ పాండురాంగ్ గైక్వాడ్, యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్ సి.దినేష్ లు మొదటి స్థానల విజయతలుగా నిలిచారు. ఉమెన్ విభాగంలో 45 కేజీల కేటగిరిలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ విద్యార్థి బి.రాజేశ్వరి ప్రథమ స్థానం, శివాజీ యూనివర్సిటీ కోల్హాపూర్ దోనే అపేక్ష దత్తరి ద్వితియ స్థానం, సావిత్రి బాయ్ పూలే యూనివర్సిటీ పూనే హర్షద తృతియ స్థానాలలో నిలిచి గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ ను దక్కించుకున్నారు. 49 కేజీ కేటగిరిలో శివాజీ యూనివర్సిటీ కొల్హాపూర్ టి.అరతి రాఘవేంద్ర, యూనివర్సిటీ ఆఫ్ ముంబై దల్వి సౌమ్య, ఆదికవి నన్నయ యూనివర్సిటీ బి.చంద్రిక తొలి మూడు స్థానాలలో విజయం సాధించారు. 55 కేజీ కేటగిరిలో యూనివర్సిటీ ఆఫ్ కాలికట్ మానికం షీన్, మంగళూరు యూనివర్సిటీ యుక్తిక, సావిత్రిబాయి పూలే యూనివర్సిటీ బామనే వైష్ణవి జ్ఞానేశ్వరి, 59 కేజీ కేటగిరిలో యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్ టి.ఎం.కీర్తన, ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎం.దీపనయోమి, యోగివేమన యూనివర్సిటీ లిజా కంసా లు మొదటి మూడు స్థానాలలో విజయతలుగా నిలిచి బంగారు, వెండి, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. సౌత్ అండ్ వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ 2023-24 వివిధ కేటగిరి లలో ప్రతిభ కనపరచిన క్రీడాకారులకు వీసీ ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, క్రీడా ప్రముఖులు ఎఐయు అబ్జర్వర్ మజర్ ఉల్ ఖమర్, అర్జున అవార్డీ నీలంశెట్టి లక్ష్మి, వెయిట్ లిఫ్టింగ్ ఒలింపియన్ ఎం.వి.మాణిక్యాలు, విశ్వవిద్యాలయ అధికారులు పి.సురేష్ వర్మ, కె.శ్రీరమేష్, వై.శ్రీనివాసరావు, డి.జ్యోతిర్మయి, కె.సుబ్బారావు, కె.రమణేశ్వరి, వి.పెర్సిస్, బడేటి వెంకటరామయ్య, శ్యామ్ కుమార్, రామ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



























విజయం ఒక్కసారి ఆనందాన్నిస్తుంది. కానీ ఓటమి ప్రతిక్షణం మన కర్తవ్యాన్ని గుర్తుచేస్తుంది.
నీ లక్ష్యం ఎంత ఉన్నతమైనదైతే, నీకు ఎదురయ్యే ఆటంకాలు కూడా అంతే బలంగా ఉంటాయి
ఒక విజయాన్ని చూసి మురిసిపోవడానికి వీలులేదు. అది ఒక అడుగు మాత్రమే.గమ్యం కాదు. - అబ్దుల్ కలాం



# వెయిట్‌లిఫ్టింగ్ ప్రారంభోత్సవ దృశ్యమాలిక




ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in



# కరణం మల్లేశ్వరి

ప్రతిభావాణి


భారతదేశంలో వెయిట్‌లిఫ్టింగ్‌ను పురుషుల ఆటగా పరిగణించిన సందర్భాలు ఉన్నాయి.అయితే 2000 లో ఒక ఆంధ్రా అమ్మాయి మహిళల వెయిట్‌లిఫ్టింగ్ మరియు స్పోర్ట్ చరిత్రలో భారతదేశానికి మొదటి ఒలింపిక్ పతకాన్ని సాధించినప్పుడు ఆ భ్రమను చెదరగొట్టింది . వెయిట్‌లిఫ్టర్‌గా ఆమె చేసిన అద్భుత ప్రయాణం ఎప్పుడూ స్ఫూర్తిదాయకమైన వృత్తాంతంగా ఉంటుంది.ఆమె వెయిట్ లిఫ్టింగ్‌లో శిక్షణ పొందాలని నిర్ణయించుకుంది.అది కూడా 12 సంవత్సరాల వయస్సులో.ఆంధ్రప్రదేశ్‌లోని ఒక చిన్న గ్రామమైన వూసవానిపేటలో జననం.నలుగురు తోబుట్టువులు. ఆమె తన పన్నెండేళ్ల వయస్సులో నీలంశెట్టి అప్పన్న మార్గదర్శకత్వంలో తన శిక్షణను ప్రారంభించింది . ఇతర అమ్మాయిలు తమ జడలను సరిగ్గా కట్టుకోవడం నేర్చుకుంటున్నప్పుడు, కరణం తన కండరపుష్టిని బలపరుస్తూ బరువైన బార్‌బెల్స్‌ని ఎత్తడానికి ప్రయత్నించింది. 1990 లో జాతీయ శిబిరంలో చేరేందుకు మార్గాన్ని సుగమం చేసిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా ఆమె గ్రిట్‌ని గుర్తించిన కరణం తన అభిరుచి కోసం మంచి అవకాశాల కోసం ఆమె సోదరి కృష్ణ కుమారితో కలిసి ఢిల్లీకి మారారు . మూడు సంవత్సరాల తర్వాత ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకుంది. 1994 లో ఒక సంవత్సరం తర్వాత , ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. ఆ తర్వాతి సంవత్సరం ఆమె ఈ ఘనతను పునరావృతం చేసింది. ఇది కాకుండా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లు , ఆసియా క్రీడలు మరియు ఇతర జాతీయ మరియు రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లతో సహా తన పవర్ ప్యాక్ ప్రదర్శనతో వివిధ అంతర్జాతీయ దశలలో పతకాలు సాధించింది . 2000 లో అతిపెద్ద క్రీడల- ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. వెయిట్‌లిఫ్టింగ్‌లో దేశానికి మొదటి మరియు ఏకైక ఒలింపిక్ పతకాన్ని ( కాంస్య) అందించడం ద్వారా ఆమె చరిత్రలో తన పేరును లిఖించింది.

1997 లో కర్ణం తన తోటి వెయిట్ లిఫ్టర్ రాజేష్ త్యాగిని వివాహం చేసుకుంది . భారత ప్రభుత్వం ఆమెను 1999 లో రాజీవ్ గాంధీ ఖేల్ రత్న అవార్డు మరియు పద్మశ్రీతో సత్కరించింది . ఆమె 2001 లో ఒక కుమారునికి తల్లి అయింది, ఆ తర్వాత ఆమె క్రీడలను విడిచిపెట్టవలసి ఉంది. కానీ 2002 కామన్వెల్త్ గేమ్స్ కోసం తీవ్రంగా సిద్ధమయింది.అయితే ఈసారి విధి ఆమెకు అనుకూలంగా లేకపోవడంతో తండ్రి మరణంతో తన పేరును ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. 2004 ఒలింపిక్ క్రీడలలో పాల్గొని ప్రదర్శన చేయాలనే తన సంకల్పాన్ని కోల్పోలేదు కానీ స్కోర్ చేయడంలో విఫలమైంది. క్రీడా ప్రపంచానికి వీడ్కోలు పలికింది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో చీఫ్ జనరల్ మేనేజర్ (జనరల్ అడ్మినిస్ట్రేషన్)గా సంతోషంగా సేవలందించింది. పదవీ విరమణ చేసి చాలా సంవత్సరాలు అయినప్పటికీ, దేశంలో క్రీడలను ప్రోత్సహించడంలో అదే సంకల్పం మరియు అభిరుచిని కలిగి ఉంది. అమ్మాయిలు అంచనాలకు మించి రాణించాలని కోరుకుంటోంది.

ఆమె 2000 సిడ్నీ ఒలింపిక్ పతకం సాధించి ప్రసిద్ధురాలయ్యింది. 2000 సంవత్సరంలో జరిగిన సిడ్నీ ఒలంపిక్స్ లో ఈమె వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో భారతదేశం తరపున కాంస్య పతకం సాధించింది.

మల్లీశ్వరి 1994 మరియు 1995లో 54 కిలోల విభాగంలో ప్రపంచ టైటిల్‌ను గెలుచుకుంది మరియు 1993 మరియు 1996లో మూడవ స్థానంలో నిలిచింది.

1994లో, ఆమె ఇస్తాంబుల్‌లో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతం గెలుచుకుంది మరియు 1995లో కొరియాలో జరిగిన ఆసియా వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో 54 కిలోల





విభాగంలో విజేతగా నిలిచింది. ఆ సంవత్సరం, ఆమె ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రికార్డు స్థాయిలో 113 కిలోల బరువుతో చైనాలో టైటిల్‌ను గెలుచుకుంది . ఆమె ఒలింపిక్ విజయానికి ముందే, మల్లీశ్వరి 29 అంతర్జాతీయ పతకాలతో రెండుసార్లు వెయిట్ లిఫ్టింగ్ ప్రపంచ ఛాంపియన్, ఇందులో 11 బంగారు పతకాలు ఉన్నాయి.

జాతీయ మరియు అంతర్జాతీయ పతకాలతో పాటు, మల్లీశ్వరికి 1994లో అర్జున అవార్డు , 1999లో రాజీవ్ గాంధీ ఖేల్ రత్న , 1999లో పద్మశ్రీ

2000 సిడ్నీ ఒలింపిక్స్‌లో , మల్లీశ్వరి "స్నాచ్"లో 110 కిలోలు మరియు "క్లీన్ అండ్ జెర్క్" విభాగంలో 130 కిలోలు మొత్తం 240 కిలోలు ఎత్తింది. ఆమె కాంస్య పతకాన్ని గెలుచుకుంది మరియు ఒలింపిక్ పతకాన్ని గెలుచుకున్న మొదటి భారతీయ మహిళగా నిలిచింది. ఒలింపిక్ పతకాన్ని గెలుచుకున్న మొదటి భారతీయ వెయిట్ లిఫ్టర్, పురుషుడు లేదా స్త్రీ కూడా ఆమె.2000 ఒలింపిక్స్‌లో భారతదేశం సాధించిన ఏకైక పతకం ఆమె పతకం .

కరణం మల్లేశ్వరి భారతీయ క్రీడాకారిణి. శ్రీకాకుళానికి చెందిన వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారిణి. ఆమె 2000 సిడ్నీ ఒలింపిక్ పతకం సాధించి ప్రసిద్ధురాలయ్యింది. 2000 సంవత్సరంలో జరిగిన సిడ్నీ ఒలంపిక్స్ లో ఈమె వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో భారతదేశం తరపున కాంస్య పతకం సాధించింది.

మల్లీశ్వరి 1994 మరియు 1995లో 54 కిలోల విభాగంలో ప్రపంచ టైటిల్‌ను గెలుచుకుంది మరియు 1993 మరియు 1996లో మూడవ స్థానంలో నిలిచింది.

1994లో, ఆమె ఇస్తాంబుల్‌లో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతం గెలుచుకుంది మరియు 1995లో కొరియాలో జరిగిన ఆసియా వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో 54 కిలోల విభాగంలో విజేతగా నిలిచింది. ఆ సంవత్సరం, ఆమె ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రికార్డు స్థాయిలో 113 కిలోల బరువుతో చైనాలో టైటిల్‌ను గెలుచుకుంది . ఆమె ఒలింపిక్ విజయానికి ముందే, మల్లీశ్వరి 29 అంతర్జాతీయ పతకాలతో రెండుసార్లు వెయిట్ లిఫ్టింగ్ ప్రపంచ ఛాంపియన్, ఇందులో 11 బంగారు పతకాలు ఉన్నాయి.

జాతీయ మరియు అంతర్జాతీయ పతకాలతో పాటు, మల్లీశ్వరికి 1994లో అర్జున అవార్డు , 1999లో రాజీవ్ గాంధీ ఖేల్ రత్న , 1999లో పద్మశ్రీ

2000 సిడ్నీ ఒలింపిక్స్‌లో , మల్లీశ్వరి "స్నాచ్"లో 110 కిలోలు మరియు "క్లీన్ అండ్ జెర్క్" విభాగంలో 130 కిలోలు మొత్తం 240 కిలోలు ఎత్తింది. ఆమె కాంస్య పతకాన్ని గెలుచుకుంది మరియు ఒలింపిక్ పతకాన్ని గెలుచుకున్న మొదటి భారతీయ మహిళగా నిలిచింది. ఒలింపిక్ పతకాన్ని గెలుచుకున్న మొదటి భారతీయ వెయిట్ లిఫ్టర్, పురుషుడు లేదా స్త్రీ కూడా ఆమె.2000 ఒలింపిక్స్‌లో భారతదేశం సాధించిన ఏకైక పతకం ఆమె పతకం .

ప్రస్తుతం ఆమె 2021 జూన్ నుండి ఢిల్లీ లోని స్పోర్ట్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా సేవలందిస్తున్నారు.

వెయిట్‌లిఫ్టింగ్‌లో తన ప్రతిభ కనబరిచి, తన చిత్తశుద్ధితో విజయపు రంగులు అద్దిన ఆమె దేశ ప్రతిభను పెంచడంలో ఎప్పుడూ విఫలం కానందుకు భారతదేశం నిజంగా గర్విస్తోంది.

నన్నయవాణి ద్వారా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఆమెకి విజయ నీరాజనాన్ని సమర్పిస్తోంది.

